

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు

- గిడుగు వెంకట రామమూర్తి


# జనస్వరం

అక్షరమే ఆయుధం

www.janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900


సంపుటి : 1 | సంచిక : 61 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (26-9-2021) | పేజీలు : 7

/janaswaramNEWS /9642067900


# వైసీపీది దౌర్భాగ్యపు.. దిక్కుమాలిన.. దాష్టిక పాలన

**- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్**


**;మరావతి, (జనస్వరం) :** పరిషత్ ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థులకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మరోసారి అభినందనలు తెలియజేశారు. జనసేన విజయ ప్రస్థానం బిందువుగా మొదలై సింధువుగా దినదినాభివృద్ధి చెందుతోందని, ఈ ఫలితాలు నాకు వ్యక్తిగతంగా చాలా ఆనందాన్ని కలిగించాయని తెలిపారు.

**రాష్ట్రంలో వైసీపీది దౌర్భాగ్యపు.. దిక్కుమాలిన..**

ఇలాంటి దాష్టికపు పాలన మన దేశంలో ఎక్కడా లేదని ఆయన ఎద్దేవా చేశారు. పరిషత్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ప్రత్యర్థులపై దాడులు చేసి బెదిరింపులకు దిగారన్నారు. వైసీపీ దాష్టిక పాలన చూసి ఓపిక నశించిందని తెలియజేశారు. 151 మంది గెలిచారు. మంచి పాలన అందిస్తారని అనుకున్నాం కానీ దాడులు, బెదిరింపులతో పాలన చేస్తునా ్నరన్నారు. వారి దాష్టిక పాలను ఎదుర్కోవాలని బలంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

**వారి దాడులను ఎలా ఎదుర్కోవాలి**

"క్షేత్రస్థాయి పోరాటాలకు ఎలా సిద్ధమవ్వాలనే దానిపై ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో మా నాయకులతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తాం. ఇక నుంచి ప్రతి జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్య



టనలు జరిపి ప్రజల పక్షాన నిలబడతాం. రాష్ట్రాన్ని కాపాడుకుంటాం, పరిషత్ ఎన్నికలు నామినేషన్ నుంచి కౌంటింగ్ వరకూ జరిగిన విధానం చాలా బాధ కలిగించింది. ఒక వైపు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి కంకణం కట్టుకున్నామని మాటలు చెప్పిన ప్రభుత్వం%ాా% మరో వైపు ప్రతిపక్షాలను ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయకుండా బెదిరింపులు, దాడులకు పాల్పడింది. ఇన్ని ప్రతికూల పరిస్థితుల్లోనూ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు బలంగా నిలిచారు" అని అన్నారు.

**మార్పునకు ఇది సంకేతం**

"ఒక్క ఎమ్మెల్యేతో ప్రారంభమై.. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 1209 సర్పంచులు, 1576 ఉపసర్పంచులు, 4456 వార్డు సభ్యులు గెలిచాం. అలాగే నిన్న జరిగిన పరిషత్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసింది 1200 స్థానాలు. గెలుపొందింది 177. మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మా పార్టీ మద్దతుతో గెలిచారు. పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 24 శాతం పైచిలుకు ఓట్ల శాతం సాధిస్తే.. పరిషత్ ఎన్నికల్లో 25.2 శాతం ఓట్లు వచ్చాయి. పోటీ చేసిన స్థానాలు గెలుపొందిన స్థానాలను ప్రాతిపదికన తీసుకొని ఈ విషయం చెబుతున్నాం. ఇక జెడ్పీటీసీ స్థానాల్లో రెండు స్థానాల్లో మా అభ్యర్థులు గెలిచారు. ఈ ఫలితాలు గొప్ప మార్పునకు సూచనగా భావిస్తున్నాం. పవర్ పాలిటిక్స్, అవకాశవాద రాజకీయాలు రాజ్యమేలుతున్న ఇలాంటి పరిస్థితుల్లో సైద్ధాంతిక సూత్రాలకు నిలబడి సాధించిన ఈ విజయం బలమైన మార్పుకు సంకేతం. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా టీఆర్ఎస్ పార్టీ చాలా తక్కువ స్థానాలే గెలిచింది. కానీ ఆ గెలుపు మార్పుకు సంకేతం. ఈ రోజు వాళ్లే తెలంగాణలో విజయబావుట ఎగరవేశారు. మార్పు చాలా చిన్న అడుగుతోనే మొదలవుతుంది. ఈ రోజు మా జనసేన విజయం చిన్నదిగానే కనిపించవచ్చు. కానీ సంపూర్ణ మార్పుకు ఇది బలమైన పాదముద్ర" అని అన్నారు.

**ఫించన్ తీసేస్తాం.. ఇళ్ల స్థలం ఇవ్వం.. రేషన్ కట్ అని బెదిరింపులు**

"ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి ఓటు వేయకపోతే ఫించన్ నిలిపివేస్తాం, రేషన్ కట్ చేయిస్తాం, ఇళ్ల స్థలాలు నిలిపివేస్తామంటూ వాలంటీర్లతో బెదిరించారు. ఇతర పార్టీల అభ్యర్థుల ఆర్థిక మూలలపై దాడులు చేశారు. మరి కొన్నిచోట్ల స్వయంగా మంత్రులే ఎన్నికల ప్రక్రియను నడిపించడంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ చోద్యం చూస్తూ నిలబడిపోయింది. పొత్తులో భాగంగా మిత్రపక్షమైన బీజేపీకి కొన్ని స్థానాలు కేటాయించాం. దానివల్ల కూడా జనసేనకు కొద్దిగా ఎంపీటీసీ సీట్లు తగ్గాయి. లేకుంటే ఇంకాస్త ఎక్కువ స్థానాలే వచ్చేవి. అన్ని చోట్ల ఎంపీటీసీ అభ్యర్థులు బరిలో లేకపోవడం జెడ్పీటీసీ అభ్యర్థులకు ప్రతికూలంగా మారింది. అలాగే ఎన్నికల నాటికి జనసేన పూర్తిస్థాయి కమిటీలు లేకపోవడం కూడా చిన్న లోటుగా అనిపించింది." అని ఆయన తెలియజేశారు.

**పోలీసులే బలవంతంగా విత్ డ్రా చేయించారు**

"ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చిన పరిస్థితులు వేరు. ఈ రోజు పరిస్థితులు వేరు. ఇప్పుడుగానీ కొత్త నోటిఫికేషన్ ఇచ్చి ఉంటే జనసేన


మిగతా 3లో...



మంత్రి వెల్లంపల్లి "కోరారీ కుట్ర" 4లో

అవాకులు, చవాకులు మానుకోవాలి 5లో

మానవత్వం చాటుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 6లో

చిత్ర పరిశ్రమవైపు కన్నెత్తి చూస్తే ఊరుకోను 7లో


## రాజకీయాలకతీతంగా పోరాడుతాం

**- జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు, (జనస్వరం) :** ప్రభుత్వ నిరంకుశ విధానాల కారణంగా నిర్వీర్యమవుతూ మూతపడిన వి.ఆర్.విద్యా సంస్థల పరిరక్షణ కోసం నెల్లూరు సిటీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి నగరంలోని వి.ఆర్.కళాశాల ఎదుట మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. తొలుతగా వి.ఆర్.సి కూడలిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం


మిగతా 3లో...


## "విశాఖ ఉక్కు" కోసం పవన్ కళ్యాణ్ సైతం

**జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**

**విశాఖ, (జనస్వరం) :** విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ సరికాదు... ఈ కర్మాగారం భావోద్వేగాలతో ముడిపడి ఉందనే విషయంలో జనసేన పార్టీ చాలా స్పష్టతతో ఉందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. మొదటి రోజు నుంచి ఈ రోజు వరకు అదే స్టాండ్ కు కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విశాఖ వచ్చి ఉక్కు పరిరక్షణ పోరాటంలో పాలు పంచుకుంటారని వెల్లడించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం జరుగుతున్న ఈ పోరాటం ఇది%ాా% దేశం మొత్తం మాట్లాడేలా ముందుకు వెళ్ళాలని చెప్పారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, స్టీల్ ప్లాంటు నిర్వాసితులతో ఆదివారం ఉదయం విశాఖపట్నంలో సమావేశమయ్యారు.



వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరై 220 రోజులుగా తాము చేస్తున్న పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "మాట తప్పం.. మడం తిప్పమని గొప్పలు చెప్పుకొనే నాయకు లు పార్లమెంటులో ఒక మాట ఇక్కడో మాట మాట్లాడుతున్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏదైనా అంశంపై ఒక మాట మాట్లాడా రంటే ఒకటికి పదిసార్లు


మిగతా 2లో...


## గెలుపోటములు సహజం.. భవిష్యత్తు మనదే

**చిత్తూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి నరిగన్నగారి తులసీ ప్రసాద్**



**పూతలపట్టు, (జనస్వరం) :** "గెలుపోటములు సహజం.. ఓటమి గెలుపుకు నాంది.. భవిష్యత్తు మనదే". అని జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నరిగన్నగారి తులసీ ప్రసాద్ మరియు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య గార్లు అన్నారు. పరిషత్ ఎన్నికల ఓట్ల ఫలితాలు అనంతరం జనసేన పార్టీ తరపున నిలిచి, పోటీచేసి అధికార పార్టీ


మిగతా 3లో...

# "విశాఖ ఉక్కు" కోసం పవన్ కళ్యాణ్ సైతం

(మొదటిపేజీ తరువాయి)

ఆలోచిస్తారని తెలిపారు. ఒక్కసారి నిర్ణయం తీసుకున్నాకా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గరని తెలియజేశారు. ఇచ్చిన మాట కోసం నిజాయితీగా పోరాడతారన్నారు. అమిత్ షాకి సమగ్రంగా వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంటు విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలనేది పవన్ కళ్యాణ్ అభిప్రాయమని, ఈ ప్లాంట్ కోసం వేల ఎకరాల భూములను త్యాగం చేసిన వారి కష్టాలను నాటి పోరాటం లోని త్యాగధనుల గొప్పదనాన్ని గుర్తించే నాయకుడాయన అని కొనియాడారు. కేంద్రం నిర్ణయం ప్రకటించిన వెంటనే పవన్ కళ్యాణ్, తను ఢిల్లీ వెళ్లి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు పలువురు ముఖ్యులతో మాట్లాడినట్లు తెలియజేశారు. అమిత్ షా దృష్టికి – 34 మంది ప్రాణ త్యాగాలతో విశాఖ స్టీల్ ప్లాంటు ఏర్పాటైందనే విషయాన్ని జనసేనని బలంగా చెప్పారు. ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన అంశం ఇది అని%ౌ%
లక్షలాది మంది ప్లాంటుపై ఆధారపడి జీవిస్తున్నారని తెలియజేసినట్లు తెలిపారు. దేశంలోని మిగతా ప్లాంటులతో దీనిని పోల్చకండని, ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. వాళ్లతో మాట్లాడాకా సానుకూలంగా స్పందిస్తారనే నమ్మకం ఏర్పడిందన్నారు. కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటానికి మా నాయకులు మద్దతు తెలుపుతూనే ఉన్నారు. స్టీల్ ప్లాంట్ కోసం భూములు ఇచ్చి నిర్వాసితులు నష్టపోయిన కుటుంబాల గురించి కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. ఈ అంశంపై ప్రత్యేకంగా శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి ప్రైవేటీకరణ అంశంపై చర్చించి, అందరి అభిప్రాయాలను క్రోడికరించి కేంద్రానికి తీర్మానం పంపించాలని పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని కోరితే, ప్రభుత్వం మాత్రం తూతూ మంత్రంగా తీర్మానం చేసి పంపించిందన్నారు.

**విశాఖ ఉక్కు పేరుతో ప్రచారం వద్దు**

జీవీఎంసీ ఎన్నికల్లో ప్రచారం చేయండని అడగడానికి వచ్చిన నాయకులతో పవన్ కళ్యాణ్ ఒకటే చెప్పారు. స్టీల్ ప్లాంటు అంశాన్ని రాజకీయ ప్రచారం కోసం వాడుకోవడం సరికాదు.. ఇది త్యాగాలతో వచ్చిన పరిశ్రమ అన్నారు. చిత్తశుద్ధి లేని రాజకీయ పార్టీలతో కాకుండా కార్మిక సంఘాలతో ఏర్పాటైన జేఏసీ పోరాటానికి అండగా ఉండాలని చెప్పారు. అతి త్వరలో పవన్ కళ్యాణ్ వచ్చి మీతో పాటు నిలబడతారన్నారు. ప్రైవేటీకరణ అంశంపై కేంద్ర పెద్దలు సానుకూలంగా స్పందిస్తారనే నమ్మకం మాకు ఉంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించే విధంగా మనందరం కలిసి పోరాటం చేద్దామని" పిలుపునిచ్చారు. అంతకు ముందు విశాఖపట్నం లోని పార్టీ ఉత్తరాంధ్ర కార్యాలయంలో జనసేనకు మద్దతుగా నిలిచిన స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, నిర్వాసితుల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ స్టీల్ ప్లాంట్ కోసం తీసుకున్న నిర్ణయాలను మనోహర్ ఎం తెలియజేశారు. ఈ సమావేశాలలో పార్టీ ప్రధాన కార్యదర్శులు టి. శివ శంకర్, సత్య బొలిశెట్టి, పిఏసి సభ్యులు కోన తాతారావు, పార్టీ కోశాధికారి ఎ.వి. రత్నం, పార్టీ నాయకులు సుందరపు విజయ్ కుమార్, పరుచూరి భాస్కర రావు, గడసాల అప్పారావు, బోడపాటి శివదత్, పి. ఉషాకిరణ్, గోవింద రెడ్డి పాల్గొన్నారు.

**దక్షత లేకే నిరుద్యోగం**

సీఎం జగన్ రెడ్డిలో పాలన దక్షత, నిజాయతీ ఉంటే ఈ రెండేళ్లలో దాదాపు ఐదు నుంచి 10 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే వారని, ఆయనలో చిత్తశుద్ధి లేదు కాబట్టే పెట్టుబడులు కానీ, పరిశ్రమలు కానీ రాష్ట్రానికి రావడం లేదని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. అధికారంలో ఉన్న నాయకులు అహంకారం చూపిస్తే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. యువత, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాలను మోసం చేసిన ముఖ్యమంత్రికి త్వరలోనే ప్రజలు బలంగా బుద్ధి చెబుతారన్నారు. శ్రీకాకుళం జిల్లా జనసేన శ్రేణులతో సోమవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "శ్రీకాకుళం జిల్లా విప్లవాలకు పురిటిగడ్డ. ఈ ప్రాంతం కోసం ఎంతో మంది మహానుభావులు త్యాగాలు చేశారు. గౌతు లచ్చన్న వంటి గొప్ప నాయకులు ఈ ప్రాంతానికి సేవలందించారు. అంతటి గొప్ప ప్రాంతం కాబట్టే మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గంగమ్మ తల్లికి పూజలు చేసి ఇక్కడ నుంచే పోరాటయాత్రను ప్రారంభించారు. ఒకప్పుడు ఈ ప్రాంతం నుంచి అసెంబ్లీకి ఎన్నికైన నాయకులు రోడ్లు, కాలేజీలు గురించి అడిగే వారు.. మరి ఇప్పటి నాయకులు ఏమడుగుతున్నారో మనందరికీ తెలుసు. వారి ఆస్తులు పెంచుకోవడానికి.. వ్యాపారాలు చేసుకోవడానికి వీలైనవి, మైనింగ్ క్వారీలు అడుగుతున్నారు.

**దమ్ము, ధైర్యం ఉంటే ఇప్పుడు చేయాలి పాదయాత్ర**

యువకుడు ముఖ్యమంత్రి అయితే జీవితాల్లో మార్పు వస్తుందని నమ్మి జగన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారు. గెలిచి ముఖ్యమంత్రి అయ్యాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు. పరిశ్రమలు లేవు, పెట్టుబడులు రాలేదు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారు. మాట తప్పను.. మడం తిప్పను అని గొప్పగా చెప్పుకునే సీఎం.. వంశధార ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చిన హామీలు ఏమైయ్యాయో ఒక్కసారి చెప్పాలి. అధికారంలోకి రాగానే ఇస్తానన్న మూడు లక్షల ఉద్యోగాల హామీ ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రోడ్ల అధ్వాన్న పరిస్థితులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలియాలంటే సీఎం ఇప్పుడు పాదయాత్ర చేయాలన్నారు.

**మత్స్యకారుల మధ్య చిచ్చు పెడుతున్నారు:**

శ్రీకాకుళం జిల్లాలో చాలా ప్రకృతి వనరులు ఉన్నాయి. వందల కిలో మీటర్ల తీర ప్రాంతం ఉంది. లక్షలాది మంది మత్స్యకారులు ఈ ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో పాదయాత్ర చేసి మత్స్యకారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి.. ఇవాళ గెలిచాక ఆ హామీలను ఆటకెక్కించారు. మత్స్యకారుల ఓట్లతో గెలిచిన ఆయన .. ఇవాళ మత్స్యకారుల మధ్యే చిచ్చు పెట్టే జీవోలను తీసుకొస్తున్నారు. చిన్న చిన్న సమస్యలను కావాలనే స్వార్ధ రాజకీయాల కోసం వాడుకుంటున్నారు. జీవో నెం. 217 గురించి తెలిసీ అందరూ ఆశ్చర్యపోతున్నారు. బీసీల్లో కూడా కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసి కులాల మధ్య అంతరాలను పెంచుతున్నారు. ఇన్ని కార్పొరేషన్లు గతంలో ఎన్నడైనా మనం చూశామా? అని ప్రశ్నించారు.

**కేంద్రం ఇచ్చిన నిధులు ఎక్కడికి పోయాయి?**

"కరోనా మహమ్మారి ఏ విధంగా మన జీవితాలను కబళించిందో మనందరికీ తెలుసు. కళ్ల ముందరే సొంత మనుషులను కోల్పోయాం. లక్షలు వెచ్చించినా ప్రాణాలు కాపాడలేకపోయాం. ప్రభుత్వం తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంది. ప్రభుత్వాసుపత్రుల్లో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారు. కరోనా కష్ట సమయంలో కేంద్రం నుంచి దాదాపు రూ. 14 వందల కోట్ల నిధులు రిలీజ్ అయితే అవి ఏ విధంగా ఖర్చు చేశారో ఎవరికీ తెలియదు. దౌర్జన్యాలు పెరిగిపోయాయి. ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు. కేసులు పెడుతున్నారు. 30 ఏళ్లు నేనే సీఎంగా ఉండాలని కోరుకునే వ్యక్తి పాలన ఇలాగేనా ఉండేది? 151 మంది ఎమ్మెల్యేలను గెలిపిస్తే.. సినిమా టికెట్లు అమ్ముకోవడం, మటన్ షాపులు ఏర్పాటు చేయడం వంటి వాటిపై ఉన్న శ్రద్ధ ఈ ముఖ్యమంత్రికి ప్రజాసమస్యలపై లేదు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వాళ్లే బలంగా సమాధానం చెబుతారు" అని అన్నారు.

**ఇసుక కొరత ప్రభుత్వ కుట్రే**

"ఈ ప్రభుత్వం కుట్రతో కృత్రిమ ఇసుక కొరత సృష్టించి భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టింది. ఇసుక కొరతపై జనసేన పార్టీ చేపట్టిన ర్యాలీ జరిగి కూడా రెండేళ్లు అవుతోంది. ఇప్పటికీ కూడా ఇసుక కొరత వేధిస్తోంది. నిర్మాణాలు చేపట్టాలంటే ఇసుక కోసం ప్రభుత్వ పెద్దలను బతిమిలాడుకోవలసిన పరిస్థితి దాపురించింది. రూ. 18 వందలకు దొరికే ఇసుక ఇవాళ రూ. 20 వేలు దాటిపోయింది. ఏ విధంగా దోచుకుంటున్నారో ప్రజలే అర్థం చేసుకోవాలి. మరోవైపు క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం చాలా తొందరగా జరుగుతోంది. ఇప్పటికే 9 జిల్లాల్లో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశాం. వాటిలో యువత, మహిళలకు పెద్దపీట వేశాం. గ్రామ, మండల స్థాయిలో కమిటీలు వేసుకుంటే జనసేన పార్టీ బలమైన శక్తిగా అవతరిస్తుంది. జగన్ ప్రభుత్వాన్ని ఓడించాలంటే మనందరం సమిష్టిగా కష్టపడితేనే అది సాధ్యమవుతుందని" అన్నారు.

**దారి పొడవునా పూలవర్షంతో స్వాగతం :**

విశాఖ నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం బయలుదేరిన నాదెండ్ల మనోహర్‌కి విజయగనరం, శ్రీకాకుళం జిల్లాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు ఘన స్వాగతం పలికారు. రహదారి పొడుగునా మంగళహారతులు పట్టి, పూల వర్షం కురిపించారు. విజయనగరం జిల్లాల్లో అడుగు పెట్టిన వెంటనే స్థానిక నాతవలస చెక్ పోస్టు వద్ద పెద్ద సంఖ్యలో జనసేన శ్రేణులు పూల వర్షంతో జిల్లాలోకి ఆహ్వానించారు. మనోహర్‌కి పూల మాలలు వేశారు. పార్టీ శ్రేణుల నినాదాలు, భారీ ర్యాలీ మధ్య ఆయన ముందుకు సాగారు. మనోహర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా పూసపాటిరేగలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మనోహర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. శ్రీకాకుళం జిల్లాలో రణస్థలం దగ్గర పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి.

**పెడాడ రామ్మోహనరావుకి పరామర్శ :**

రహదారుల దుస్థితిపై జనసేన పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు సోషల్ మీడియాలో ఆమదాలవలస నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితిని తెలియజేసి అనంతరం వాటిని ఫ్లెక్సీ రూపంలో ముద్రించిన ఆ నియోజకవర్గ జనసేన నాయకుడు పెడాడ రామ్మోహన్ రావుపై అధికార పార్టీ వ్యక్తులు ఇటీవల దాడికి పాల్పడ్డారు. ఆయనతోపాటు మరో ఏడుగురు జనసేన కార్యకర్తలకు గాయాలయ్యాయి. వీరిని సోమవారం మధ్యాహ్నం ఆమదాలవలసలో నాదెండ్ల మనోహర్ పరామర్శించి ధైర్యం చెప్పారు.

**స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఉద్యమానికి పవన్ కళ్యాణ్ మద్దతు ఉంటుంది**

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ ఉద్యమానికి మద్దతుగా వచ్చే నెలలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ ను సందర్శించి కార్మిక సంఘాలతో సమావేశం కానున్నట్టు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందనీ, తెలుగు ప్రజల ఆత్మాభిమానం దెబ్బతినకుండా మన ప్రాంతానికి నష్టం కలిగించకుండా ప్రతి ఒక్కరూ సమష్టిగా పోరాటం చేయాలని కోరారు. ఈ ప్రాంతానికి మేలు చేయాలన్న కోరిక పవన్ కళ్యాణ్ కి బలంగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా మంగళవారంలో విశాఖపట్నంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "విశాఖ ప్రాంతం ప్రజలు ఎప్పటినుంచో ఘనంగా చెప్పుకునే అంశం విశాఖ స్టీల్ ప్లాంట్. గతంలో 32 మంది బలిదానాలతో మొదలైన ఉద్యమం ఆ తర్వాత ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని మనమంతా గర్వపడే స్థాయిలో ఆ రోజు ఈ ప్రాంతంలో వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. ఇది మన చరిత్రతో ముడిపడిన అంశంగా మారిపోయింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ని మాత్రం దయచేసి ఇతర ప్రభుత్వ రంగ సంస్థలతో ముడిపెట్ట వద్దు. ఇక్కడ చరిత్ర, ప్రజల త్యాగం, తెలుగు వారి ఆత్మాభిమానం అనే అంశాలు ముడిపడి ఉన్నాయన్న అంశాన్ని కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా గుర్తించాలి. జనవరి 27వ తేదీన కేంద్ర ప్రభుత్వం పాలసీ నిర్మాణంలో భాగంగా కొన్ని నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగా ఫిబ్రవరిలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశాన్ని ప్రకటించారు. ఆ వెంటనే ఫిబ్రవరి 8, 9, 10 తేదీల్లో ఢిల్లీలో పవన్ కళ్యాణ్ పర్యటించి కేంద్ర అగ్ర నాయకత్వాన్ని కలిశారు. ప్రతి సమావేశంలో బలంగా ఒకటే స్టాండ్ తీసుకుని మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు ఒప్పుకోవద్దు.

**అమిత్ షాని కలవడానికి మాకేం కేసులు లేవు :**

ఈ రోజుకీ నిర్వాసితులు ఎంతో మంది ఆ రోజుల్లో భూములు ఇచ్చేశాం కనీసం ఉద్యోగం రాలేదు. కుటుంబాలకు కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు. బిడ్డలకు ఉపాధి లేక ప్రాంతానికి ఉపయోగపడని పరిస్థితుల్లో ఈ విధమైన కఠిన నిర్ణయం మమ్మల్ని కలచి వేసిందన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు విచిత్రంగా ఇక్కడొక మాట ఢిల్లీకి వెళ్లి అక్కడొక మాట మాట్లాడుతున్నాయన్నారు. ఆ పార్టీ నాయకులు పార్లమెంటులో ఒక రకంగా ప్రవర్తిస్తారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రకరకాల పాదయాత్రలు మొదలు కూడా పెట్టారని తెలియజేశారు. ఇవన్నీ కేవలం ఓట్ల కోసం, ప్రజల్ని మభ్యపెట్టడం కోసం చేసిన ప్రయత్నాలు తప్ప వారి ప్రయత్నం లో నిజాయతీ లేదు. ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఒక నిండు మనసుతో ఏ నాడు ప్రయత్నించింది లేదని వాపోయారు. పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి అమిత్ షాని కలిసి అన్నీ వివరించారన్నారు.మంత్రులు,

**పోలీసులు ఏకగ్రీవాల కోసం బెదిరించారు :**

ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఒక ముఖ్యమైన ఘట్టం. స్వపరిపాలన స్థానిక సంస్థల ఎన్నికలతోనే మొదలవుతుంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో జనసేన పార్టీగా చాలా బలంగా తన మొదటి అడుగును వేయగలిగామన్నారు. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు, అహంకారం. కనీవిని ఎరుగని రీతిలో పొలిటికల్ పవర్ ని ఉపయోగించుకుని ఇంత దారుణంగా ఉపయోగించి ప్రత్యర్థుల మీద దాడులు చేయడాన్ని చూశామన్నారు. ఇప్పుడు సీఎం జగన్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని, అద్భుతంగా ఫలితాలు వచ్చాయి. ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టామని చెబుతున్నారు. నోటిఫికేషన్ వచ్చిన నాడు మంత్రులు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు ఏవిధంగా ఊళ్ల మీద పడి నామినేషన్లు చించేసి ఏకగ్రీవాలు చేయమని ఎందుకు బెదిరించారు? అని ప్రశ్నించారు. ఇవాళ 80 శాతం గెలిచాం.. 90 శాతం గెలిచామని గొప్పగా చెప్పుకుంటున్నారు. ఏం గెలిచారు మీరు? అసలు ఎందుకు ఏకగ్రీవాలకు ప్రయత్నించారు? అని ఘాటుగా విమర్శించారు.

**యువత, మహిళలు అద్భుతంగా నిలబడ్డారు :**

యువతకు భరోసా ఇస్తూ, ప్రజల్లో ధైర్యం నింపుతూ సమాజంలో మార్పు రావాలన్న ఏకైక లక్ష్యంతో కొత్త తరం రాజకీయాలకు ఆహ్వానం పలుకుతూ 2014లో జనసేన పార్టీని ఏర్పాటు చేసిన దానికి ఈ రోజు ఫలితం వచ్చింది. యువకులు, మహిళలు జనసేన జెండా పట్టుకుని ఒక్కొక్కరుగా ఇంటింటికీ తిరుగుతూ పవన్ కళ్యాణ్ ఆలోచనా విధానాలు, జనసేన పార్టీ చిత్తశుద్ధిని వివరిస్తూ బరిలో నిలిచినప్పుడు నాడు సర్పంచ్ ఎన్నికల్లో సైతం ఇదే విధమైన ఫలితాలు వచ్చాయన్నారు. మహిళలు బయటకు వచ్చి అద్భుతంగా నిలబడ్డారు. ఇప్పుడేమో సీఎం యంత్రాంగం మొత్తాన్ని ఉపయోగించుకుని జిల్లా స్థాయి అధికారుల్ని రంగంలోకి దించి ఎన్నికలు చేసి ఇప్పుడు వచ్చిన స్థానాలు లెక్కపెట్టుకుంటూ సమయం వృధా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో జనసేన పార్టీ వేసింది తొలి అడుగు అయినా చాలా బలమైన అడుగు. రాజకీయాల్లో ఎన్నికలు నిజమైన స్ఫూర్తిని చూపిస్తాయంటారు. పార్టీ అధ్యక్షుడు మా అందరిలో అదే విధమైన స్ఫూర్తిని నింపారు" అన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## వైసీపీది దౌర్భాగ్యపు.. దిక్కుమాలిన.. దాష్టిక పాలన

పార్టీ కచ్చితంగా 1500 పైచిలుకు ఎంపీటీసీ స్థానాలు, 40 నుంచి 80 జెడ్పీటీసీ స్థానాలు గెలుచుకునేదని పరిశీలకులు చెబుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మా నాయకురాలు వినుతపై దాడి చేసి కారు అద్దాలు పగలగొట్టారు. ఈ దాడిలో ఆమెకు గాయాలయ్యాయి. అలాగే చిత్తూరు జిల్లా రేణిగుంటలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్య, పీఏసీ సభ్యులు డా.హరిప్రసాద్ లపై పోలీసుల సమక్షంలో బూతులు తిడుతూ దాడులు చేశారు. కడప జిల్లా రైల్వే కోడూరులో జనసేన తరఫున ఐదుగురు నామినేషన్లు వేస్తే వారితో పోలీసులే బలవంతంగా విత్ డ్రా చేసుకునేలా చేశారు. అక్కడ పోలీ సులు వైసీపీ కార్యకర్తల్లా ప్రవర్తించారు. మైసూరువారి పల్లెలో జన సేన అభ్యర్థిని బెదిరించి నామినేషన్ విత్ డ్రా చేసుకునేలా చేశారు. నాగరాజుని పార్టీ నిలబెడితే ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. వైసీపీ దుర్మార్గపు పాలన ఎలా ఉంది అంటే – ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులు బనాయిస్తున్నారు. ఇప్పటికీ ఆయన రిమాండ్‌లో ఉన్నారు. కడప జిల్లావ్యాప్తంగా 559 ఎంపీటీసీ స్థానా లకు గానూ 28 చోట్ల మా నాయకులు నామినేషన్లు వేస్తే ఎలక్షన్ సిబ్బంది, ఇతర అధికారులు కుమ్మక్కై స్క్రూటినీలో రకరకాల కార ణాలు చూపి నామినేషన్లు తొలగించారు. వల్లూరు ఎంపీటీసీ అభ్యర్థిని కిడ్నాప్ చేసి నామినేషన్ విత్ డ్రా చేసుకునేలా చేశారు. మంగళగిరి నియోజక వర్గంలో జోజిబాబు అనే జనసైనికుడు పెద్దకొండూరు ఎంపీటీసీగా 65 ఓట్ల తేడాతో నెగ్గితే.. వైసీపీ నాయకులు అధికారు లపై ఒత్తిడి తెచ్చి మిగతా సిబ్బంది మద్దతుతో రీకౌంటింగ్ 18 ఓట్లు తేడాతో ఓడిపోయాలా చేశారు. అనంతపురం జిల్లా తాడిమర్రిలో జన సేన అభ్యర్థుల నామినేషన్లను వేయకుండా వైసీపీ గూండాలు అడ్డుకు న్నారు. జనసేన నాయకులకు మద్దతుగా వెళ్లిన పీఏసీ సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డిపై దాడి చేశారు. యాడికిలో నామినేషన్లు వేసిన సునీల్, జాకీర్ హుస్సేన్ ఇళ్లల్లోకి వెళ్లి బెదిరింపులకు దిగారు. నామినేషన్లు విత్ డ్రా చేసుకోకపోతే మద్యం, గుట్కా ప్యాకెట్లు ఇళ్లల్లో పెట్టి అక్రమ రవాణా చేసున్నారనని కేసులు పెడతామని బెదిరిం చారు. ఉరవకొండలో అయితే నామినేషన్ పత్రాలను అపహ రించారు. పుంగనూరులో నామినేషన్ వేసిన ఒక పెద్దాయనపై దాడికి ప్రయత్నించారు" అని అన్నారు.

**వైసీపీ నాయకుల హింస పేట్రేగిపోతోంది**

కడియం మండలం వీరవరంలో గెలిచిన అభ్యర్థులు సంబరాలు చేసుకుంటే విచక్షణ రహితంగా వైసీపీ రౌడీలు దాడికి పాల్పడ్డారు. కర్రకు మేకులు కొట్టి, బ్లేడ్లతో దాడులు చేయడంతో కొత్తపల్లి అయ్యప్ప అనే కార్యకర్తకు గాయాలయ్యాయి. ఇప్పటికీ ఆయన ఆస్పత్రిలోనే ఉన్నారు. ఇలా ఒకటి కాదు రెండు కాదు అన్ని చోట్లా ఇదే పరిస్థితి. వైసీపీ నాయకుల హింస పెట్రేగిపోతోంది. జనసేన పార్టీ డిమాండ్ చేసినట్లు పాత నోటిఫికేషన్ బదులు కొత్త నోటిఫికేషన్ ఇచ్చినట్లు అయితే పరిస్థితి వేరేలా ఉండేది. ప్రత్యర్థి పార్టీలకు సరైన సమయం కూడా లేకుండా పోయింది. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన అధికారులు కూడా వైసీపీ దాష్టికానికి వంతపాడారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా కడియం, రాజోలు, పి.గన్నవరం, మలికిపురం, ఆచంట, వీరవాసరం మండలాల్లో జనసేన నిర్ణయాత్మక శక్తిగా మారింది. ఈ విజయం బలమైన మార్పుకు పునాది. పార్టీ మూల సూత్రాల్లో ఒకటైన కులాలను కలిపే ఆలోచన విధానం సత్ఫలితాలను ఇచ్చింది. ఇవాళ గెలుపొందిన వారిలో అన్ని కులాల వారు ఉన్నారు. సామాన్యులు గెలుపొందడం ఆనందాన్ని ఇచ్చింది. ఇంతటి విజయానికి ముఖ్యకారకులైన జనసైనికులు, వీరమహిళలకు ధన్యవాదాలు. వీరే లేకపోతే ఈ విజయం సాధ్యమయ్యేదే కాదు. మీ ధైర్యానికీ, తెగింపునకు సెల్యూట్" అని ఆయన అన్నారు.

## రాజకీయాలకతీతంగా పోరాడుతాం

(మొదటిపేజీ తరువాయి)

కేతంరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రకటించిన వైసీపీ మేనిఫెస్టో ను చూపించారు. ఆ మేనిఫెస్టోలో విద్యకు సంబంధించి ఏమాత్రం ప్రాముఖ్యత ఇవ్వని విధానాన్ని దుయ్యబట్టారు. ప్రభుత్వ పాఠశాలలకు రంగు లేయడం గురించి మాత్రమే ఆ మేనిఫెస్టోలో చెప్పారు కానీ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజిలను, ఎయిడెడ్ విద్యాసంస్థలను, రాష్ట్ర యూనివర్శిటీలను తామెలా అభివృద్ధి చేస్తామో మాట మాత్రమైనా ప్రస్తావన లేకపోవడం ఆ పార్టీకి, వారి ప్రభుత్వానికి ఉన్నత విద్య మీద అసలు చిత్తశుద్ధే లేదనే వాస్తవాన్ని తెలియజేస్తుంద న్నారు. మేనిఫెస్టోలో ఉన్నవే కాదు లేనివి కూడా చేస్తున్నాం అని నేడు వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఘనంగా ప్రకటిస్తున్నారని, దానర్థం మేనిఫెస్టోలో లేనటువంటి ఈ ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలను, పాఠశాలలను, వాటి ఆస్తులను అమ్ముకోవడమే ప్రత్యక్షంగా మనకు కనిపిస్తున్న నిదర్శనం అని అన్నారు. 1875వ సంవత్సరంలో బ్రిటిష్ హయాంలోనే ఆనాడు వెంకటగిరి రాజా వారు సేవా దృక్పథంతో ప్రతి ఒక్కరికి విద్య అందాలనే లక్ష్యంతో ఈ విద్యా సంస్థలను ఏర్పాటు చేయగా 1920వ సంవత్సరం నుండి వి.ఆర్. కళాశాల డిగ్రీ విద్యను అందిస్తున్నదని పేర్కొన్నారు. ఎందరో దాతల కృషితో వందేళ్ళకు పైగా ఉన్నత విద్యను అందిస్తూ నెల్లూరు నగరానికి గుండె కాయిలా మారినటువంటి వి.ఆర్.కళాశాలను నేడు ఈ ప్రభుత్వం మూసివేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. సాక్షాత్తు దేశ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ విద్యాసంస్థల్లోనే హైస్కూల్ విద్యను, కళాశాల విద్యను పొందారని, విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ నేడు దేశంలో సర్వోన్నత స్థాయిలో ఉన్నారని గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, డీఆర్డీఓ శాస్త్రవేత్త సతీష్ రెడ్డి, తమ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా ఇక్కడ పూర్వ విద్యార్థులే అని తెలిపారు. ఇలా ఎందరో ఇక్కడ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నతమైన స్థితిలో ఉన్నారని, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లుగా కూడా ఉన్నారని, ఈ విద్యాసంస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేయకుండా చూడాల్సిన బాధ్యత ఇలాంటి పూర్వ విద్యార్థులందరి మీద ఉందని కోరారు. నెల్లూరు నగరంలో వి.ఆర్.సి మైదానం, వైఎంసి మైదానం, వి.ఆర్.పాఠశాల, కళాశాలలతో కలిపి 17 ఎకరాల అత్యంత విలువైన భూములు ఈ సంస్థలకు ఉన్నాయని తెలిపారు. నెల్లూరు నగరం నడిబొడ్డున ఉన్నటువంటి ఈ ఒక్క సంస్థల విలువే సుమారు 1000 కోట్ల రూపాయలని పేర్కొన్నారు. విఆర్‌సితో పాటు నగరంలో మిగిలిన ఎయిడెడ్ వ్యవస్థలైన సర్వోదయ, కస్తూరిదేవి,ఎస్‌విజిఎస్, ఆర్‌ఎస్‌ఆర్, జివిఆర్‌ఆర్, వేద సంస్కృత కళాశాల వంటి సంస్థల విలువ 3500 కోట్ల రూపాయలకు పైమాటేనని ఇప్పుడు ప్రభుత్వం దృష్టి ఈ ఆస్తులను ఎలా కాజేయాలనే దాని పైన పడిందని అందుకే ఈ వ్యవస్థలను కుట్రపూరితంగా నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే కస్తూరిదేవి విద్యాసంస్థల ప్రాంగణాన్ని పెట్రోల్ బంకులు, కళ్యాణ మండపాలుగా మార్చేసి వ్యాపారాన్ని మొదలెట్టేసి ఉన్నారని, సర్వోదయను సైతం ఆ వ్యాపారాల దిశగా తీసుకెళ్తున్నారని, అదే తరహాలో వి.ఆర్.సి అంశంలో వ్యాపారాల కోసం ఎవరితో డీల్ మాట్లాడుతున్నారో అని ఎద్దేవా చేసారు. ప్రభుత్వానికి చేతనైతే ప్రభుత్వ అధ్యాపకులను పెట్టి అద్భుతమైన విద్యను అందించే అవకాశం ఉందని కానీ ఈ ప్రభుత్వంలో అలా జరగట్లేదని నవరత్నాల్లో చెప్పిన డబ్బు పంపిణీ కోసం అప్పులు కూడా పుట్టక ఇప్పుడు వి.ఆర్.సి లాంటి సంస్థలను అమ్మేసే ప్రక్రియకు ప్రభుత్వం బరితెగించి తెరతీసిందన్నారు. నెల్లూరు నగరంలో బాలికలకు డి.కె.డబ్ల్యూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉందని కాని సమగ్రంగా అందరికీ విద్యనందించే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇప్పటివరకు ఒక్కటి కూడా లేదని, పేద ప్రజలకు వి.ఆర్.కళాశాల ఒక్కటే దిక్కని తెలిపారు. అలాంటి కళాశాలను స్వార్థంతో కుట్రపూరితంగా నిర్వీర్యం చేస్తున్న ఈ ప్రభుత్వ విధానంపై ఖచ్చితంగా తాము పోరాడుతామని, పార్టీలకతీతంగా వి.ఆర్.విద్యాసంస్థల పరిరక్షణ కోసం జనసేన పార్టీ యువజన, విద్యార్థి విభాగాలు పోరాడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కాకు మురళి రెడ్డి, చెరుకూరు హేమంత్ రాయల్, రాము, సురేష్, మోషె, జీవన్, శ్రీను ముదిరాజ్, ఖాదర్, కార్తీక్, గణేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## దౌర్జన్యాలను, ఒత్తిడిని ఎదుర్కొని గెలిచిన వీర మహిళ మౌనిక

**నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్**

నెల్లూరు, (జనస్వరం) : ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు బిట్ – 5లో ఎంపీటీసీ ఎన్నికల్లో జనసేన తరఫున గెలుపొందిన మౌనిక అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ మనుక్రాంత్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉదయగిరి నియోజకవర్గ నాయకులు అధికార పార్టీ నాయకులు చేసిన దౌర్జన్యాల గురించి, ఒత్తిడులు గురించి, తమ స్థానిక సమస్యల గురించి మనుక్రాంత్‌కి విన్నవించుకోవడం జరిగింది. మనుక్రాంత్ వాటిపై స్పందిస్తూ స్థానిక సమస్యలపై ఎటువంటి పోరాటాలు చేయడానికైనా సిద్ధమని, సమస్యల పరిష్కారానికి అందరం కలిసి పోరాడదామని చెప్పారు. అంతే కాకుండా కార్యకర్తలని, నాయకులను అధికార పార్టీ వాళ్ళు ఇబ్బందులకు గురిచేసినా, దౌర్జన్యాలు చేసిన తన దృష్టికి తీసుకురావాలని, వైసీపీ కార్యకర్తలు రౌడీల్లా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోనని, వారిపైన న్యాయ పోరాటం చేస్తానని, అందుకు మన దగ్గర లీగల్ సెల్ ఉందని చెప్పారు. త్వరలోనే లీగల్ సెల్ ని మండల స్థాయి వరకు విస్తరింపజేస్తానని.. మీకు ఎటువంటి సమస్య వచ్చిన మీకు అండగా ఉంటానని ఉదయగిరి నాయకులకు భరోసా ఇచ్చారు. వింజమూరు బిట్ – 5లో వైస్సార్సీపీ ఆగడాలు ప్రజలే తిప్పికొట్టి జనసేనను గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగుదాం

**జనసేన పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చినబాబు**



పశ్చిమ గోదావరి (జనస్వరం) : పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు)ని దెందులూరు జనసేన పార్టీ నాయకులు భీమవరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో జనసేన పార్టీ బలోపేతం కోసం దెందులూరులో చేపట్టే కార్యక్రమాలు, అక్కడ ఉన్న ప్రస్తుత పరిస్థితులు, సమస్యల గురించి చర్చించారు. సుధాకర్, సాగర్ జనసేన పార్టీ కోసం చేస్తున్న కార్యక్రమాలు గురించి తెలుసుకున్న చినబాబు ప్రత్యేకంగా అభినందించి, రాబోయే రోజుల్లో జనసేన పార్టీ చేయబోయే కార్యక్ర మాలు గురించి చర్చించారు. ఇలాగే పార్టీని ముందుకు మరింత బలో పేతం దిశగా ప్రయత్నం చేయాలని చినబాబు చెప్పారు. చిన్నబాబుని కలిసిన సందర్భంగా గజమాల, శాలువాతో సత్కరించి అనంతరం వెంక టేశ్వర స్వామి వారి ఫోటోను దెందులూరు జనసేన పార్టీ నాయకులు కోటగిరి వెంకట సుధాకర్, పల్నాటి సాగర్, దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తలు బహుకరించారు.

## వైసీపీ ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు

**చిట్వేలి జనసేన నాయకులు మాదాసు నరసింహా**



కడప (జనస్వరం) : టీటీడీ పాలక మండలి సభ్యుల నియామకంపై హైకోర్టు తీర్పుని జనసేన స్వాగతిస్తుందని చిట్వేలి జనసేన నాయకులు మాదాసు నర్సింహులు అన్నారు. ఆయన మాట్లాడుతూ తిరుమల పాలక మండలి రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిన వైసీపీ ప్రభుత్వం హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిది అన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం హిందూ దేవాలయ పవిత్రతను దెబ్బతీయకుండా అర్హులైన వారికి ఆగమ శాస్త్రం ప్రకారం ఆధ్యాత్మిక చింతన అపారమైన భక్తి భావం ఉన్నవారికి మాత్రమే అవకాశం కల్పించాలన్నారు. మొదటి నుండి టీటీడీ పవిత్రతను దెబ్బతీయాలన్న వైసీపీ ప్రభుత్వం కుట్రను హిందూ సమాజం తెలుసుకోవాలన్నారు. రాజకీయ అవసరాల కోసం టీటీడీ అనర్హులను చూపించడాన్ని జనసేన ఎన్నటికీ సహించమని మాదాసు నరసింహ అన్నారు.

## గెలుపోటములు సహజం.. భవిష్యత్తు మనదే

(మొదటిపేజీ తరువాయి)

వారికి, ప్రతిపక్ష పార్టీ వారికి గట్టిపోటీ ఇచ్చిన ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులతో మాట్లాడి వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో నిత్యం ప్రజ లక్షేమం కోసమే పరిశ్రమిస్తూ, అహర్నిశలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నవ యువ నాయకులందరి లక్ష్యం భావితరాల బంగారు భవిష్యత్తు కోసమేనన్నారు. ప్రజాక్షేత్రంలో జనసైనికులందరూ అందరూ ఏకతాటిపైకి వచ్చి పనిచేస్తే భవిష్యత్తు మనదేనని చెప్పారు. జనసేన అభ్యర్థులు యాదమరి మండలం సిద్ధారెడ్డి పల్లి (రాచూరు) కుమార్ 400 ఓట్లను సాధించడం, పూతలపట్టు మండలం లోని వేపనపల్లికి చెందిన మహేష్ 410 ఓట్లను సాధించడం, ఐరాల జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీచేసిన నరిగన్న గారి నాగలక్ష్మిలు 1261ఓట్లను సాధించడం విశేషం అన్నారు. పోటీలో నిలబడడమే గొప్ప విషయం అని అలాంటిది ముచ్చెమటలు పట్టించిన ఘనత జనసేన పార్టీ నాయకులకు, జనసైనికులకే దక్కిందన్నారు. ఒక్క రూపాయి పంచకుండా, బిర్యానీ, మందు పంచకుండా నీతీ, నిజాయితీగా పోరాడి ఓడినా నైతిక విజయం సాధించారని చెప్పారు. అధికార, ప్రతిపక్ష పార్టీ నేతలకు ముచ్చెమటలు పట్టించిన జనసేన పార్టీ నేతలకు, అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మన జనసైనికులందరూ ఏకతాటిపైకి వచ్చి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పరిషత్ ఎన్నికల్లో ఎన్నో ఆటుపోట్లకు ఎదురొడ్డి సమిష్టిగా పోరాడిన నాయకులకు, ఆదరించిన యావన్మంది ప్రజానీకానికే పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదమరి, తవణంపల్లి, బంగారుపాళ్యం, ఐరాల మండలాల జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వెల్లంపల్లి "కోఠారీ కుట్ర"


- భోగవల్లి సత్రం ట్రస్టు 18 కోట్ల రూపాయల విలువైన భూములను కారుచౌకగా కొట్టేసేందుకు మంత్రి వెల్లంపల్లి గూడుపుఠాని
- జక్కంపూడి పంచాయతీలో భోగవల్లి సత్రం ట్రస్టు కు చెందిన దేవాదాయ శాఖ భూమికి ఏ విధంగా ఎన్వోసీ మంజూరు చేస్తారు?
- దేవాలయాలకు భూములు కాపాడాల్సిన వారే కాజేస్తరా?
- మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అండదండలు లేకుండానే ఓఎస్డి అశోక్ ఒక్కరే ఇంత పెద్ద భూ వ్యవహారాన్ని సెటిల్ చేయగలరా ?
- ప్రజల చెవిలో పువ్వులు పెట్టొద్దు మంత్రివార్య
- ఓఎస్డి అశోక్, నర్రా. రవి కిరణ్, పెరుమాళ్ళ, కాశిరావు దేవాలయాల భూములను అక్రమంగా కాజేయాలనుకున్న వారిపై కేసులు ఎందుకు నమోదు చేయలేదు
- బీసీలకు ఒక న్యాయం ఓసీలకు ఒక న్యాయమా మంత్రివార్య?
- పెద్ద ఎత్తున అవినీతి చేస్తే ప్రమోషన్ చిన్న తప్పు చేస్తే సస్పెన్షన్
- మంత్రి వెల్లంపల్లి శీను రూటే వేరు
- రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ధ్వజం




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ భోగవల్లి సత్రం ట్రస్ట్‌కు చెందిన కోట్ల రూపాయల విలువైన భూములను కారుచౌకగా కొట్టేసేందుకు మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కోఠారీ కుట్ర పన్నారని, జక్కంపూడి పంచాయితీ ఏరియాలో పాములు కాలువ మలుపు వద్ద 10 కోట్ల రూపాయల విలువైన 2.75 యకరాల దేవాదాయశాఖకు చెందిన భూమిని దేవాదాయ శాఖ మంత్రి ఓఎస్డి అశోక్ ద్వారా కాజేసేందుకు మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కోఠారీ కుట్ర పన్నారని అందుకే ఈ భూమికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ మంజూరు చేయిస్తామని, అందుకు ఆ భూమిని మాకు కేవలం కోటి రూపాయలకే అమ్మకం చేయాలని మంత్రి ఓఎస్డీ అశోక్, అతని మామ పెరుమాళ్ళ. కాశీరావు, కొండపల్లి. బుజ్జి, కొనకళ్ల. విద్యాధరరావు తో కలిసి నర్రా రవి కిరణ్ అనే వ్యక్తిపై రూ.10 లక్షలు ఇచ్చి అగ్రిమెంట్ చేయించారని, అదే విధంగా ఏలూరు రోడ్‌లో 8 కోట్ల రూపాయల విలువైన కమర్షియల్ స్థలాన్ని పేరుమళ్ళ. కాశీ రావు పేరు పై కోటిన్నర రూపాయలకు కొనుగోలు చేస్తామని 20 లక్షల రూపాయలతో ఎగ్రిమెంట్ చేసుకున్నారని,18 కోట్ల రూపాయల విలువైన స్థలాలను కేవలం రెండున్నర కోట్ల రూపాయలకే మంత్రి వెల్లంపల్లి కాజేయాలని చూశారని, ఈ వ్యవహారం అంతా ఏలూరు రోడ్డు రాజ్ టవర్స్ హెూటల్ వద్ద దేవాదాయ శాఖకు చెందిన ఒక న్యాయ సలహాదారు ఇంటిలో ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య 21.3.2021 జరిగిందని కావాలంటే సిసి టివి ఫుటేజ్‌లు చెక్ చేసుకోవచ్చని, వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సత్రంలో అసలు ఈ వ్యవహారం జరగలేదని పోలీస్ శాఖ వారు కావాలనుకుంటే ఇక్కడ కూడా సిసి టివి ఫుటేజ్ ను తనిఖీ చేయాలని, ఈ డ్రామా అంతా 18 కోట్ల రూపాయల విలువైన స్థలాలను తక్కువ ధరకే కొట్టేయాలని కుట్ర ఉందని, ఇందులో కావాలనే మంత్రి సన్నిహితులు పోలీస్ శాఖను కూడా తప్పుదారి పట్టిస్తున్నారని, దేవాదాయశాఖ భూములను కాపాడాల్సిన ఓఎస్డీ అశోక్ దేవాదాయశాఖ భూములను అక్రమంగా కాజేయాలని చూస్తే అతని పై మంత్రి శ్రీను ఎందుకు కేసు నమోదు చేయించాలేదో అనే విషయంతో పాటు ఓఎస్డి మామ పెరుమాళ్ళ కాశి రావు కు అసలు దేవాదాయ శాఖ మంత్రి పేషిలో నిత్యం పనేంటో కూడా మంత్రి వెల్లంపల్లి సమాధానం ప్రజలకు చెప్పాలని, పది కోట్ల రూపాయల విలువైన ఆస్తి కొనుగోలు చేయడానికి ఇచ్చింది కేవలం పది లక్షలు లేనని అదేవిధంగా ఏలూరు రోడ్డు కమర్షియల్ స్థలం కొనుగోలు చేయడానికి ఇచ్చింది కూడా కేవలం 20 లక్షలు లేనని మరి మధ్యవర్తి పిఆర్వో శ్రీనివాస్ కు మూడు విడతలుగా 3 సార్లు 10 లక్షలు చొప్పున 30 లక్షలు ఎగ్రిమెంట్ ల పై సంతకం తీసుకోకుండానే ఏవిదంగా చెల్లిస్తారనే అనుమానం కలుగుతుందని, ఎక్కడైనా అమ్మకందారులు కొనుగోలుదారులు మీద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు కానీ మధ్యవర్తిపై కేసు నమోదు చేయించడం వెనక కుట్ర కోణం దాగి ఉందని, పిఆర్వో శ్రీనివాస్ ఓఎస్డి అశోక్, పెరుమల్లా.కాశీ రావు, మంత్రిపై కేసు నమోదు చేయాలని, బెదిరింపులకు గురి చేయడం ద్వారా భోగవల్లి మురళి కృష్ణ చైతన్యని ఆందోళనకు గురి చేసి ఈ స్థలాన్ని కాజేయాలని మంత్రి వెల్లంపల్లి కుట్ర ఇందులో దాగి ఉందన్నారు. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌కు తెలియకుండానే ఓఎస్డీ అశోక్ ఇంత పెద్ద భూ వ్యవహారం నడిపించగలరా అని ప్రశ్నించారు. ఇదంతా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కు తెలిసే జరుగుతుందని, ప్రజలను, అధికారులను పక్కదారి పట్టించడానికే వీళ్లు ఒక పథకం ప్రకారం కథ నడుపుతున్నారని, మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రూటే సెపరేట్ అని, చిన్న తప్పు చేస్తే సస్పెన్షన్ పెద్ద ఎత్తున అవినీతి చేస్తే ప్రమోషన్ ఇస్తారని ఎద్దేవా చేశారు. గతంలో కూడా దుర్గగుడి మాజీ ఈఓ సురేష్ బాబు వ్యవహారంలో కూడా చిన్న చిన్న తప్పులు చేసిన 15 మంది ఉద్యోగస్తులను సస్పెండ్ చేశారని, కోట్ల రూపాయల అవినీతి చేసిన సురేష్ బాబుకు మాత్రం ప్రమోషన్ ఇచ్చారని, ఇప్పుడు కూడా అదే విధంగా ఓఎస్డి అశోక్ కోట్ల రూపాయల అక్రమాలు చేస్తే ఆయన్ని మాతృ సంస్థకు సరెండర్ చేస్తున్నారని పిఆర్వో శ్రీనివాస్ను మాత్రం సస్పెండ్ చేశారని, మంత్రి వ్యవహారం బీసీలకు ఒకలాగా ఓసీలకు మరొక లాగా చూస్తారనే విషయం స్పష్టంగా అర్థమవుతుందని, నిజాయితీకి మారుపేరైన విజయవాడ పోలీస్ కమిషనర్ బత్తిన శ్రీనివాస్, పశ్చిమ ఏసిపి హనుమంతరావు ఈ కేసు విషయంలో లోతుగా దర్యాప్తు చేయాలని అసలు దోషులను మొత్తాన్ని ఎఫ్ఐఆర్లో చేర్చాలని తద్వారా దేవాదాయశాఖ ఆస్తులను కాపాడినవారవుతారన్నారు. దేవాదాయశాఖ మంత్రిగా వెల్లంపల్లి శ్రీనివాస్ ఉండడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని, దేవాలయాల భూములు కాపాడాల్సిన వ్యక్తి దోచుకుంటూ ఉంటే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయకుండా ఉండడానికి కారణం తాడేపల్లి ప్యాలెస్‌కు ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డికి ముడుపులు అందుతున్నాయి అనడంలో ఏమాత్రం సందేహం లేదని తెలిపారు. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అవినీతి లీలలు రోజు ఒక్కటి బయటకు వస్తున్నాయని నిజంగా ముఖ్యమంత్రికి హిందూ దేవాలయాల ఆస్తుల పైన ఆచార వ్యవహారాల పైన నమ్మకం ఉంటే తక్షణమే మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేసి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేషిలో అసలు కొనకళ్ళ విద్యాధరరావు వారంలో నాలుగైదు రోజుల పాటు ఎందుకు కూర్చుంటున్నారనే విషయం పై కూడా మంత్రి సమాధానం చెప్పాలని కావాలంటే మంత్రి సీసీ టీవీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

## పరిషత్ ఎన్నికల్లో జనసేన విజేతలకు అభినందనలు

### జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్




**అమరావతి, (జనస్వరం) :** రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 8వ తేదీన జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులందరూ బలమైన పోరాటం చేశారని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అభినందించారు. ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించిన ఫలితాల మేరకు 179 ఎంపీటీసీ, 2 జెడ్పీటీసీ స్థానాలను జనసేన అభ్యర్థులు గెలుచుకున్నట్టు తెలుస్తోందన్నారు. పార్టీ తరఫున విజయం సాధించిన అభ్యర్థులందరికీ జనసేన తరఫున, జనసైనికుల తరఫున, నాయకులందరి తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ ఎన్నికలు ఎలాంటి పరిస్థితుల్లో జరిగాయి, ఏ నేపథ్యంలో జరిగాయి అన్న అంశానికి సంబంధించి పూర్తి సమాచారం తమ దగ్గర ఉన్నాయని తెలిపారు. మరింత సమాచారం రావాల్సి ఉందన్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల ఫలితాలపై రెండు మూడు రోజుల్లో సంపూర్ణ విశ్లేషణతో స్పందిస్తానని తెలిపారు.

## కడియం మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిపించాలి

**అమరావతి, (జనస్వరం) :** కడియం మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియను సజావుగా సాగేలా చూడాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియం మండల జెడ్పీటీసీ స్థానంతో పాటు అత్యధిక ఎంపీటీసీ స్థానాలను జనసేన పార్టీ గెలుచుకుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో 24వ తేదీన జరిగే మండలాధ్యక్ష పదవిని ఎలాగైనా దక్కించుకోవాలని అధికార పార్టీ నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. జనసేన పార్టీ సభ్యుల మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చి, వారిని వారి కుటుంబ సభ్యుల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో జనసేన పార్టీ తరఫున విజయం సాధించిన కడియం మండల ఎంపీటీసీలు మంగళవారం హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ ని కలిశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పరిషత్ ఎన్నికల్లో రాయలసీమతో పాటు ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర జిల్లాల్లో జనసేన పార్టీ తీవ్రమైన ప్రతికూలతల మధ్య బరిలోకి దిగింది. అధికార వైసీపీ దాష్టీకాలు, పోలీసుల నుంచి ఒత్తిళ్లు ఎదుర్కొని 180 ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుంది. తూర్పు గోదావరి జిల్లా, కడియంతో కలిపి రెండు జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకుంది. అయితే 24వ తేదీ జరగబోయే మండలాధ్యక్ష ప్రక్రియ ఉన్న నేపథ్యంలో జనసేన పార్టీ తరఫున గెలిచిన ఎంపీటీసీలు మీద వైసీపీ నాయకులు విపరీతమై ఒత్తిడి తీసుకువస్తున్నారు. పోలీసుల యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడుతున్న విషయాన్ని మా పార్టీ నేతలు నా దృష్టికి తీసుకువచ్చారు. వైసీపీ ఇన్ని స్థానాలు గెలుచుకుని కూడా జనసేన గెలుచుకున్న స్థానాలు కూడా లాక్కోవాలనే ఉద్దేశ్యంతో మొండిపట్టుకుపోయి మా వారి మీద రకరకాల ఒత్తిళ్లు తెస్తూ, ప్రలోభాలు పెడుతున్నారు. పోలీసు అధికారులను కూడా వాడుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉదాహరణకు కడియం మండలం పొట్టిలంకలో 1224 ఓట్ల మెజారిటీతో జనసేన అభ్యర్థి గెలుపొందితే కనీసం గెలిచిన అభ్యర్థికి దండ వేసే పరిస్థితి లేకుండా నిర్దాక్షణ్యంగా కామిరెడ్డి సతీష్ అనే జన సైనికుడిని దారుణంగా కొట్టారు. కాళ్లు పట్టుకుని ప్రాధేయపడినప్పటికీ పోలీసులు కనికరం చూపలేదన్న విషయాన్ని పార్టీ నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఇది చాలా బాధ కలిగించింది. కడియం మండలం వీరవరం ఎంపీటీసీ స్థానాన్ని జనసేన గెలిచిందన్న అక్కసుతో కర్రలకు మేకులు కొట్టి చాలా అడ్డగోలుగా, అన్యాయంగా కొత్తపల్లి అయ్యప్ప అనే కార్యకర్తపై అమానుషంగా దాడి చేశారు. పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి కేసు పెట్టాలని కోరితే వారి నుంచి స్పందన కరువయ్యింది. చివరికి మా పార్టీ నాయకులు స్టేషన్ బయట బైఠాయిస్తామని హెచ్చరిస్తే తప్ప కేసు ఫైల్ చేయలేదు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో మా నాయకులకు, కార్యకర్తలకు, వీరమహిళలకు, ఆడపడుచులకు పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇస్తున్నాం. 24వ తేదీన జరిగే




మండలాధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో గనుక మావాళ్లను ఇబ్బంది పెట్టినా, ఓటింగ్ కి రానివ్వకున్నా స్వయంగా నేనే కడియపులంకకు వస్తాను. మా వాళ్లకు ఎలాంటి అన్యాయం జరిగినా స్వయంగా వచ్చి తేల్చుకుంటా. అలాంటి పరిస్థితులు కావాలని పభుత్వం కోరుకుంటే దానికి సిద్ధంగానే ఉన్నా.

**మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది :**

ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ దృష్టికి, రాష్ట్ర ఎన్నికల అధికారిణి నీలం సాహ్నీ దృష్టికి, చీఫ్ సెక్రటరీ దృష్టికి ఒక విషయాన్ని తీసుకువస్తున్నాను. ఎన్నిక సజావుగా జరగకపోతే ఉత్పన్నమయ్యే పరిణామాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి. కడియం మండలాన్ని మేము కైవసం చేసుకోబోతున్నాం. దాన్ని అడ్డుకునే హక్కు అయితే మీకు లేదు. ఇలాంటివి చేస్తానంటే ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగానే ఉన్నాం. ముందు ముందు కూడా మీ దౌర్జన్యాలను ఇలానే కొనసాగిస్తే విషయాన్ని కేంద్ర హెూంశాఖ దృష్టికి తీసుకువెళ్తాం. ముఖ్యంగా పోలీసు ఉన్నతాధికారులు, జిల్లా అధికారులకు ప్రత్యేకించి ఒక విషయం చెబుతున్నాను. మా వాళ్ల మీద అమానుషంగా దాడులు జరుగుతున్నాయి. మీరు ఒత్తిడులకు తలొగ్గి మా వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. ఈ పద్ధతిని సరిచేసుకోండి" అని కోరారు.

# మాల మహానాడు నిరసన దీక్షకు జనసేన పార్టీ మద్దతు

### పిఠాపురం ఇంఛార్జ్ మాకినీడి శేషకుమారి



**పిఠాపురం, (జనస్వరం) :** తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం కులాల రాజకీయాలు వద్దు - కలుపుకునే రాజకీయాలే ముద్దు అనే దిశగా జనసేన పార్టీ అడుగులు వేస్తుంది. అన్యాయం జరిగితే న్యాయపోరాటమే ధ్యేయంగా ఆపద వస్తే ఆదుకోవడం తమ కర్తవ్యంగా భావించి నియోజవర్గంలో జనసేన పోరుబాట పడుతుంది. దానికి ప్రత్యక్ష సాక్ష్యం గురువారం పివి రావు మాల మహానాడు పట్టణశాఖ ఆధ్వర్యంలో ఒకరోజు నిరసన దీక్షకు మద్దతు తెలపడమే నిదర్శనం. దీక్షను ఉద్దేశించి నియోజకవర్గ ఇంఛార్జ్ మాకినీడి శేషకుమారి మాటాడుతూ ఎస్సి ఎస్టీలకు తండ్రి రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సక్రమంగా నిర్వర్తిస్తే తనయుడు జగన్మోహన్ రెడ్డి వాటిని పక్క దారి పట్టిస్తున్నాడని, 27 సంక్షేమ పథకాలకు తూట్లు పొడవడం సరికాదని, ఎస్సీలకు కొత్తగా పథకాలు అమలు చేయకపోయినా ఉన్న పథకాలు సక్రమంగా అమలు చేస్తే ఎస్సిలకు న్యాయం జరిపినట్లనని అని అన్నారు.

అలాగే ఈ మాల మహానాడు 27అంశాలపై చేబట్టిన దీక్షకు స్పందించి వారి డిమాండ్లను జగన్ ప్రభుత్వం తక్షణమే పరి ష్కరించాలని, లేనిపక్షాన జనసేన మాల మహా నాడు చేసే పోరాటానికి న్యాయం జరిగే వరకు మద్దతుగా ఉంటుందని, ఈ 27అంశాలు జన సేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి వివరించి వారి కి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి మొగిలి అప్పారావు, కౌన్సిలర్ అభ్యర్థి పల్నాటి మధు బాబు, బొజ్జ కుమార్, వాడ్రేవు రాహుల్, మేళం బాబీ టైల్స్, వేల్పుల చక్రధర్, గరగ బాబి, చోడిశెట్టి నాని, ఆకుల అర్జున, కొండెపూడి శివ, పసుపులేటి గణేష్, మైనబత్తుల చిన్న, సిక్కోలు రాజశేఖర్, బుర్ర విజయ్, కొడమంచిలి దుర్గాప్రసాద్, యాగ సతీష్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## టమోటా, మిరప రైతులను ఆదుకోవాలి

### అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు జయరామి రెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** టమోటా, మిరప రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని.. బలవన్మరణాలకు పాల్పడిన రైతు కుటుంబాలకు పరిహారం చెల్లించాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వైఎస్.జగన్ ప్రభుత్వం రైతులుపండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతోందన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి కూడా సరైన సమయంలో డబ్బులు జమ చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పదే పదే రైతు నిధి రూ. 8 వేలకోట్లతో ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని.. తక్షణమే రైతు నిధి నుండి డబ్బులు విడుదల చేసి, కష్టకాలంలో రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. అనంత జిల్లాలో అన్నదాతల పరిస్థితి మరింత దారుణంగా ఉందని, ఒక నెల వ్యవధిలోనే దాదాపు ఆరుగురు రైతులు అప్పుల భాదలు తాళలేక బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతాంగంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే బలమన్మరణాలకు పాల్పడిన కుటుంబాలను ఆదుకోవాలని, టమోట, మిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు కుంటిమద్ది జయరామిరెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై తహసీల్దార్ కి ఫిర్యాదు చేసిన రాజంపేట జనసేన నాయకులు



**సుండుపల్లె, (జనస్వరం) :** మండల పరిధిలోని తిమ్మసముద్రం పంచాయితీ కోడూరు వాళ్ళ పల్లి సమీపంలో ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆక్రమించుకు న్నారని గ్రామస్థులు, జనసేన నాయకులు అందరూ కలిసి తహసీల్దార్ భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పశువుల మం దగా ఉన్న ఆ భూమిని నరసింహులు అనే వ్యక్తి ఆక్రమించి చదును చేశారని, దీంతో పొలా లకు వెళ్లడానికి గ్రామస్తులందరూ దారిలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. నరసింహులు ఆక్రమించిన పశువుల మంద స్థలాన్ని పరిశీలించి, ఆక్రమణలను తొలగించి గ్రామ స్తులు దారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ నాయకులు రామ శ్రీనివాసులు, బీసీ నాయకులు కుళ్లా యప్ప, గ్రామస్థులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన జనసేన ఇంఛార్జ్ మాకినీడి శేషకుమారి



**పిఠాపురం, (జనస్వరం) :** పాత ఇసుకపల్లి గ్రామంలో ఇటీవల బైక్ ఆక్సిడెంట్‌లో యువకుడు దడాల లక్ష్మణ్ మరణించారు. ఆ లక్ష్మణ్ మీద బెంగ పెట్టుకుని వారి అన్నయ్య జన సైనికుడు దడాల ప్రత్యూష్‌కి గుండె నొప్పి రావడంతో ఆపరేషన్ అయింది. ఈ విషయం తెలుసుకున్న పిఠాపురం జనసేన పార్టీ ఇం ఛార్జ్ మాకినీడి శేషకుమారి పాత ఇసుకపల్లి గ్రామంకి వెళ్లి ప్రత్యూష్‌ని, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాకినీడి శేషకుమారి మాట్లాడుతూ జనసేన కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన జనసేన పార్టీ తోడుగా ఉంటుందన్నారు. అలాగే ఎప్పుడు ఆపద వచ్చిన మీ ఆడపడుచుల అండగా ఉంటానని రెండు వారం రోజుల్లో మళ్లీ వస్తానని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి మొగిలి అప్పారావు, కోన రామకృష్ణ, దాసరి దేవదాసు, దడాల బాబి, దడాల సన్నీ, అనపర్తి విజయ్ కుమార్, కుంచె రంగ, రేవాడ కామేష్, పిరటి బాల ప్రసాద్, నున్న నాని, ఏనుగుపల్లి తేజ, రావాడ కిరణ్, దడాల రాము, కిరణ్, ఇసుకపల్లి జనసైనికులు తది తరులు పాల్గొన్నారు.

# అవాకులు, చవాకులు మానుకోవాలి

- మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ చేసే అవినీతి ,అక్రమ వ్యవహారాల పై సాక్ష్యాలతో సహా నిరూపిస్తున్న జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పై అవాకులు చవాకులు పేలడం మానుకోవాలి
- ఒక పనికిమాలిన దద్దమ్మకి 42 డివిజన్లో ఓట్లేసి గెలిపించమని ప్రజలు తలలు పట్టుకు కూర్చున్నారు
- భోగవల్లి సత్రం ట్రస్ట్ భూముల వ్యవహారంలో దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఓఎస్డీ అశోక్ ను ఇక్కడ విధుల నుండి తొలగించి మాతృ సంస్థకు సరెండర్ చేశారంటే ఈ ట్రస్ట్ విషయంలో అక్రమాలు జరిగాయని మంత్రిగా స్వయంగా ఒప్పుకున్నట్టే కదా దానికి మీ ప్రెస్ మీట్ ఏంటి?
- పోతిన మహేష్ నిరంతర పోరాటం వల్లనే దుర్గగుడిలో కొంతవరకైనా అవినీతి తగ్గింది
- అవినీతి దద్దమ్మ కార్పొరేటర్ చైతన్య రెడ్డి మీకు మీ మంత్రికి బడుగు బలహీన వర్గాల నాయకులంటే చిన్న చూపేనా..
- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు

**విజయవాడ, (జనస్వరం) :** సితార కన్వెన్షన్ దగ్గర విజయవాడ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి తిరునగరి మురళీకృష్ణ, జనసేన మహిళా నాయకురాలు మల్లెపు విజయలక్ష్మి బొమ్మ గోవింద లక్ష్మిలు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మహిళా నాయకురాలు మల్లెపు విజయలక్ష్మి మాట్లాడుతూ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ చేసే అవినీతి, అక్రమ వ్యవహారాలపై సాక్ష్యాలతో సహా నిరూపిస్తున్న జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పై అవాకులు చవాకులు పేలడం మానుకోవాలన్నారు. ఒక పనికిమాలిన దద్దమ్మకి 42 డివిజన్లో ఓట్లేసి గెలిపించమని ప్రజలు తలలు పట్టుకు కూర్చున్నారని, గెలిచిన తర్వాత డివిజన్లో కార్పొరేటర్ చైతన్య రెడ్డి కనబడడం లేదని ప్రజలు ఇప్పటికే మాట్లాడుకుంటున్నారన్నారు. వైసీపీ స్థానిక నాయకులు మద్దతుదారులు గుంటూరు వారి వీధిలో నీళ్లు మురికి వాసన వస్తున్నాయిని, రంగు మారాయని, మీకు తెలియజేస్తే తమరు స్పందించలేదని వారు జనసేన పార్టీ నాయకులు పోతిన మహేష్‌కి తెలియజేస్తే వెంటనే వారు ఆ ప్రాంతాన్ని సందర్శించి తక్షణమే విజయవాడ మున్సిపల్ కమిషనర్‌కి తెలియజేసిన నాలుగు రోజుల్లోనే సమస్య పరిష్కారం చేశారని తెలిపారు. మానవ మందిరం రోడ్డు డివిజన్లో పలు గోతులు పడ్డ రోడ్లను సందర్శించి మరమ్మతులు చేయాలని, తమరు చెయ్యని పనిని మహేష్ జనసేన పార్టీ నాయకులతో కలిసి సందర్శించి కమిషనర్‌కి స్పందనలో వినతి పత్రం మా నాయకుల ద్వారా సమర్పించారని, చిన్నపాటి వర్షానికి వివెంసి పార్క్ అస్తవ్యస్తం అయితే కనీసం స్పందించని మీరు దద్దమ్మ కార్పొరేటర్ రని ఎప్పుడైతే వైఎస్ ఆర్సీపీ మద్దతుదారులు స్థానికులు మీ వల్ల సమస్యకు పరిష్కారం కాదని తెలిసి పోతిన మహేష్ ని సంప్రదించారో, మీకు అర్థం అయి ఉండాలి మీరు పెద్ద దద్దమ్మ అని, సమస్యల పరిష్కారాన్ని గాలికొదిలేసి అక్రమ సంపాదన పై దృష్టి పెట్టిన మీరు మా గురించి మాట్లాడితే ఆకాశం మీద ఊమ్ము వేసినట్టేనన్నారు. ఎన్నికల్లో భాగా డబ్బు ఖర్చు పెట్టను ఆశించిన స్థాయిలో డబ్బులు రావట్లేదని మీ మామ మీతో బాగా గొడవ చేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిందని ముందు దానికి సమాధానం చెప్పాలని, అవినీతి దద్దమ్మ కార్పొరేటర్ చైతన్య రెడ్డి గారు? చుక్కల భూములు కొట్టేయాలని భవానిపురంలో తమరు చేసే ప్రయత్నాలను ఆధారాలతో సహా అతి తొందరలో బయట పెడుతామని విజయలక్ష్మి హెచ్చరించారు. అనంతరం విజయవాడ జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి తిరునగరి మురళీకృష్ణ మాట్లాడుతూ భోగవల్లి సత్రం ట్రస్ట్ భూముల వ్యవహారంలో దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఓఎస్డీ అశోక్ ను ఇక్కడ విధుల నుండి తొలగించి మాతృ సంస్థకు సరెండర్ చేశారంటే ఈ ట్రస్ట్ విషయంలో అక్రమాలు జరిగాయని మంత్రిగా స్వయంగా ఒప్పుకున్నట్టే కదా దానికి మీ ప్రెస్ మీట్ ఏంటి? అని, మంత్రి పేషిలో విద్యాధరరావు కూర్చున్నారా లేదా అక్కడినుంచే అక్రమ వ్యవహారాలు కొనసాగిస్తున్నారా లేదా సీసీటీవీ ఫుటేజ్ రిలీజ్ చేసే దమ్ము ఉందా లేదో దద్దమ్మ కార్పొరేటర్ చైతన్య రెడ్డి ముందు దీనికి సమాధానం చెప్పాలన్నారు. మహేష్ నిరంతర పోరాటం వల్లనే దుర్గగుడిలో కొంతవరకైనా అవినీతి తగ్గిందని, ఆయన పోరాట బట్టే అమ్మవారి ఆలయంలో ఏసీబీ విజిలెన్స్ రైడింగ్ జరిగే ఈవో సురేష్ బాబును విధుల నుండి తొలగించారని, బ్రాహ్మణ వీధిలో కొత్త వెంకటేశ్వర స్వామి గుడికి చెందిన 350 కోట్ల రూపాయల ఆస్తులను కాపాడారని, భవానిపురంలో గాలిబ్ సాహెబ్ దర్గాకు చెందిన విలువైన భూములను మంత్రి సన్నిహితులు అక్రమ కాంట్రాక్టర్ ద్వారా ఆక్రమించుకుని వ్యాపారాలు చేసుకోవడం లేదా? అని, వీఎంసీలో 150 ఉద్యోగాలు అమ్ముకొని మూడు కోట్లు వసూలు చేసి నిరుద్యోగులను మోసం చేస్తే నిరుద్యోగులకు అండగా నిలబడింది మహేష్ అని, సత్యనారాయణపురంలో కాశీ అన్నపూర్ణేశ్వరి స్వామి ఆలయానికి సంబంధించిన కమర్షియల్ స్థలం కాజేసి ప్రయత్నం చేస్తే అడ్డుకున్నమని, అన్ని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నామని, తప్పనిసరిగా రాబోయే ఎన్నికల్లో గెలుపు సాధిస్తామని, ప్రజలకి అండగా నిలబడుతుంది మేము మాత్రమేనన్నారు. చైతన్య రెడ్డి మీకు మీ మంత్రికి బడుగు బలహీన వర్గాల నాయకులు అంటే చిన్న చూపేనా ప్రశ్నించారు.



# ఓ సారు ! మాకు రోడ్లెయ్యండి

## అరకు గిరిజన ప్రాంత గ్రామ జనసైనికులు



**అరకు, (జనస్వరం) :** విశాఖ జిల్లా, అరకు నియోజకవర్గం, అనంతగిరి మండలం మారుమూల గ్రామాలైన, బారజోలలో తారురోడ్డు పనులు పూర్తి చేయాలని, జనసేన నాయకుడు సాయిబాబా అధ్వర్యంలో శనిఎ ారం, ఆయా గ్రామంలో పర్యటించి, ముందుగా గిరిజనులతో సమావే శమై చర్చించారు. ముఖ్యంగా ఆయా గ్రామంలో రోడ్డు సదుపాయాలు అందుబాటులో లేకా అభివృద్ధికి అమడ దూరంలో అక్కడ గిరిజనులు వున్నారని తెలిపారు. తారు రోడ్డు మంజూరు చేసి నేటికి మూడు సంవత్సరాలు అయినా, గుత్తేదారు రోడ్డు పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేశారు. రోడ్డు పనులోకూడ నాణ్యత లేదు. ఇది వరకు పనులు చేపట్టిన కల్వర్తోలో కూడ నాణ్యతలేని పనులు చేసి వున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ, ప్రభుత్వ సంబంధిత అధికారులు తక్షణం ఈ బారజోల రోడ్డుపై దృష్టి పెట్టాలని, నాణ్యతలేని రోడ్డు, కల్వర్టు పనులు చేయించిన గుత్తేదారుడుపై చర్యతీసుకోవాలని, ప్రభుత్వానికి డిమాండు చేశారు. అనంతరం దీనికై నిరసనగా గిరి జనులతో పాటు కిలోమీటర్ల దూరంవరకు, ప్రభుత్వానికి నిరసన రూపం లో జనసేన నాయకుడు సాయిబాబా అధ్వర్యంలో చేసారు. ఈ కార్యక్ర మంలో గ్రామ ప్రజలు, జనసైనికులు దాసు, శ్రీను పాల్గొన్నారు.ద

# కల్యాణ మండపం సమస్య పరిష్కరించాలి

## పెందుర్తి నియోజకవర్గ జనసేన నాయకులు



**విశాఖపట్నం, (జనస్వరం) :** జీవీఎంసీ 88వ వార్డు నరవ గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని పెందుర్తి నియోజకవర్గ జనసేన నాయకులు వబ్బిన జనార్ధన, శ్రీకాంత్ జీవిఎంసీ కమిషనర్ సృజను కలిసి వినతి పత్రం అందించారు. వార్డు సమన్యలను ఆమెకు వివరించారు. నరవ గ్రామంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న కల్యాణ మండపాన్ని గత ఏడాది సచివాలయంగా మార్చు చేశారని తెలిపారు. దీనిపై గ్రామ స్థుందరూ స్థానిక నాయకులకు, అధికారులకు కల్యాణ మండపాన్ని ప్రజ లకు అందుబాటులో ఉంచాలని కోరారని తెలిపారు. దీనిపై అధికారులు సచివాలయం వేరే ప్రదేశానికి మారుస్తామని హామీ ఇచ్చారని, అయితే ఇప్పటివరకూ కల్యాణ మండపం ప్రజలకు అందుబాటులో రాలేదని తెలి పారు. ఇప్పటికైనా సచివాలయాన్ని వేరే చోటకు మార్చి కల్యాణ మండ పాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనిపై కమి షనర్ స్పందించి సమస్య పరిష్కరిస్తానని, కల్యాణ మండప మరమ్మతు లకు జడ్సీకి, సంబంధిత అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు బీశెట్టి గోపి కృష్ణ, పార్టీ నరవ నాయకుడు మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

# జనసేన పార్టీతోనే ముస్లింలకు న్యాయం



## అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి వరుణ్

**అనంతపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ మైనార్టీల అభివృద్ధి సాధ్యమని జనసేన పార్టీ అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గ టి.సి వరుణ్ పేర్కొన్నారు. శుక్రవారం టి.సి వరుణ్ ఆధ్వ ర్యంలో 'ముస్లిం మైనార్టీ సోదరులు 150 మంది జనసేన పార్టీలోకి చేరారు. ఈ సంద ర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆక ర్షితులై పార్టీలో చేరామని, తెలుగుదేశం, వైసీపీ పార్టీ నాయకులు స్వలాభం కోసం ముస్లిం మైనార్టీ ఓటర్లును ఎన్నికలలో వినియోగించు కుని మైనార్టీ ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. ముస్లిం మైనార్టీలకు ఏ పథకాలు అందడంలేదని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముస్లిం సోదరీ సోదరీమణులకు అన్యాయం చేశారని వాపోయారు. ముస్లింలకు న్యాయం జరగాలంటే కులమతాలకు అతీతంగా పవన్ కళ్యాణ్ ఒక్కరే న్యాయం చేయగలరని ఆశతో ఈ రోజు జనసేన పార్టీలో చేరడం జరిగింద న్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు టి.సి.వ రుణ్, జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ, సామాన్యుల చేత కూడా రాజకీయం చేయగలి గిన సత్తా ఉన్న పార్టీ జనసేన పార్టీ అని, ధరాజ్ భాష అనే ఒక ఆటో డ్రైవర్‌గా వృత్తి సాగిస్తున్న ఒక సామాన్య కార్యకర్తగా పార్టీలోకి చేర్చుకుని ఒక కార్పొరేటర్ ఎన్నికలలో పోటీ చేయించి తన కంటూ ఒక నాయకుడిగా ముద్రవేసి ఈరోజు జనసేన పార్టీలోకి అతని ద్వారా 150 మంది ముస్లిం సోదర సోదరీమ ణులను పార్టీలో చేర్పించారన్నారు. అతన్ని ఒక నాయకునిగా తీర్చిదిద్ది పార్టీలో సముచిత స్థానం ఇస్తూ ఒక ముస్లిం మైనార్టీ నాయకులు గుర్తించగలిగే అవకాశం ఈరోజు జనసేన పార్టీ కల్పించిందన్నారు. రబ్బర్ చెప్పులు వేసు కుని సామాన్య ప్రజల చేత రాజకీయం చేయిస్తానని చెప్పిన పవన్ కళ్యాణ్ మాటలకు ఇదే నిదర్శనమన్నారు. అలాగే జీరో బడ్జెట్ పాలిటిక్స్ చేసిన ఘనత ఒక్క పవన్ కళ్యాణ్‌కే సొంతమని, మొన్న జరిగినటువంటి జెడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరుపున నిలబడినటువంటి అభ్యర్థులు అతి సామాన్య మైన కుటుంబం నుంచి వచ్చిన కార్యకర్తలే నన్నారు. ఎన్నికల బరిలో నిలిచి అటు తెలుగు దేశం ఇటు వైయస్సార్ పార్టీ నాయకుల ఒత్తిళ్ల కు దీటుగా సమాధానం ఇస్తూ ఓటింగ్ శాతం లో తనకంటూ ఓ ముద్ర వేసుకొని కొన్ని చోట్ల జనసేన పార్టీ అభ్యర్థులు గెలవడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ కార్యదర్శి భవానీ రవికుమార్, జిల్లా ఉపాధ్య క్షులు జయరాం రెడ్డి, అంకే ఈశ్వరయ్య, ప్రధా న కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, నాగేంద్ర, అబ్బు ల్, రాప్తాడు ఇంఛార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ కార్య దర్శిలు సిద్దూ, రాపా ధనంజయ, సంజీవ రాయుడు, ఇండ్ల కీరణ్ కుమార్, జయమ్మ మహిళా నాయకురాలు పద్మావతి, సంయుక్త కార్యదర్శులు విజయ్ కుమార్ మహిళా నాయ కురాలు రూప, సావిత్రి, జనసేన నాయకులు పొదిలి బాబురావు, దివాకర్ గ్రంధి, జక్కిరెడ్డి ఆదినారాయణ, రోళ్ల భాస్కర్, విశ్వనాథ్, శ్రీని వాస్, హుస్సేన్, అంజి, ఆకుల ప్రసాద్, కేఎల్ ఎస్ చోటు, సంతోష్ మురళి, సంపత్, అజ య్, పవన్ గౌడ్, మల్లి, విజయ్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ కళ్యాణ మండపాలు

# లీజుకు ఇవ్వడం అమానుషం

## అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామి రెడ్డి




**అనంతపురం, (జనస్వరం) :** సీఎం వైఎస్ జగన్ అండ్ కో మత విద్వే షాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తోంది. హిందూవుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోంది. టిటిడి కళ్యాణ మంటపాలను లీజుకు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం ఆక్షేపణీయమని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి తిరుమల దేవస్థానం మినిమం మెయింటెనెన్స్ తీసుకుని ప్రజాసేవ కోసం కట్టిని కళ్యాణ మంటపాలను లీజుకు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజల సొమ్ము ఏ విధంగా దోచుకోవాలో ఆలోచిస్తోందే తప్ప.. ప్రజలకు చేసిన మేలు ఇసుమంతైనా లేదన్నారు. అసలు వైసిపిప్రభుత్వానికి దమ్ముంటే క్రిష్టియన్ చర్చిలు, ముస్లిం మసీదులు, వక్ఫ్‌బోర్డు ఆస్తులపై ఇలాంటి నిర్ణయాలను తీసుకోగలరా అని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్ చర్యలు చూస్తుంటే హిందూ వ్యతిరేక చర్యలు చేపడుతున్నారన్న అనుమానం కలుగుతోందన్నారు. ముఖ్యమంత్రి, టిటిడి. చైర్మెన్ సుబ్బారెడ్డి ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలన్నారు. ఇలాంటి గలీజు నిర్ణయాలకు జనసేన వ్యతిరేకమని కులాలు, మతాలను కలిపేది జనసేన మూల సిద్ధాంతమన్నారు. అన్ని మతాలను సమదృష్టితో చూడాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఈ వైసిపిపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉద్యమబావుటా ఎగురవవేస్తామని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు కుంటిమద్ది జయరామిరెడ్డి హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్

## కార్యకర్త కుటుంబానికి 5 లక్షలు ఆర్థిక సాయం



**సోంపేట, (జనస్వరం) :** రోడ్డుప్రమాదంలో కొద్ది రోజుల క్రితం మృతి చెందినజనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త నీలాపు శ్రీను కుటుంబానికి జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పంపిన ఆరు లక్షల రూపాయలు చెక్కును జనసేన పొలిటికల్ అఫైర్సు కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అందజేశారు. సాయంలోనూ, సేవలోనూ ఓట్ల రాజ కీయాలు చేసే నేతలను మనం తరుచుగా చూస్తూనే ఉంటాం. ఎదుటి వ్యక్తి తన అవసరాలకు పనికొస్తాడా లేదా అన్న ఆలోచన కూడా లేని పవన్ కళ్యాణ్ లో 'సేవాభావం మానవతా దృక్పథం, మరే ఇతర రాజకీయ పార్టీ నేతలు లేదన్నది ఈ ప్రాంత ప్రజల మనసులో ఉన్న ఆలోచన, నిండా 18 ఏళ్లు కూడా లేని శ్రీను అనే యువకుడు విధి వక్రీకరించి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలు సుకున్న నియోజకవర్గ జనసేన సమన్వయకర్త దాసరి రాజు రాష్ట్ర కార్య దర్శి తిప్పన ఈశ్వర రెడ్డి దాసరి శేఖర్, బైపల్లి ఈశ్వరరావులు పవన్ కళ్యాణ్ దృష్టి లో పెట్టారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ మృతుని కుటుంబానికి 5 లక్షల రూపాయలు చెక్కు అందించి 'ఆ కుటుంబంలో ధైర్యం నింపాలని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను మృతుని స్వగ్రామమైన బెల్లుపడకు పంపిం చారు. ఎంతో కాలంగా ఎన్నో 'పార్టీలకు తాము ఓటు వేసి ఆదరిస్తూ వస్తున్నప్పటికీ స్థానికంగా ఉన్న జిల్లాలో ఉన్న నేతలు ఎవరూ పట్టించు కోక పోయినప్పటికీ ఎక్కడో పవన్ కళ్యాణ్ తన కుమారుడి మరణవార్త విని ఇలా ఆదుకోవడం పవన్ పెద్దమనసుకు ఆమె చేతులు జోడించి నమస్కరించింది ఇటువంటి మంచి మనసున్న వ్యక్తులు రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయితే ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# చిత్ర పరిశ్రమవైపు కన్నెత్తి చూస్తే ఊరుకోను

### జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్

హైదరాబాద్, (జనస్వరం) : సినీ పరిశ్రమపై కన్నెత్తి చూస్తే ఊరుకునేది లేదని సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'రిపబ్లిక్'. ఈ చిత్రానికి దేవకట్టా దర్శకత్వం వహిస్తున్నారు. ఐశ్వర్య రాజేశ్ కథానాయిక. రాజకీయ నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. అక్టోబర్ 1న విడుదల చేయనున్నారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాయిధరమ్ తేజ్ ఇంకా కోమాలోనే ఉన్నారని, కళ్లు తెరవలేదని ఆయన చెప్పారు. సాయితేజ్ ఆసుపత్రిలో ఉన్నందు వల్లే ఈ కార్యక్రమానికి వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. "సాయి ధరమ్ తేజ్ ప్రమాదానికి గురైతే అందరూ త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. కానీ తేజ్ ఆక్సిడెంట్ ఎలా అయింది, బైక్‌ను నిర్లక్ష్యంగా నడుపుతున్నాడు.. అని లేనిపోని కథనాలు అల్లారు. సమాజంలో చాలా సమస్యలున్నాయి వాటి మీద మాట్లాడండి. మీడియా బాధ్యతాయుతమైన కథనాలు ఇవ్వాలి. వైఎస్ వివేకానందరెడ్డి ఎందుకు హత్యకు గురయ్యారు?కోడికత్తితో ఒక నాయకుడిని పొడవడం వెనక భారీ కుట్ర ఉంది. ఆరేళ్ల చిన్నారిపై అమానుషంపై కథనాలు ఇవ్వండి. మీకు ధైర్యం ఉంటే రాజకీయ హింసపై మాట్లాడాలి. మేం మనుషులమే, మా మీద కొంచెం కనికరం చూపించండి. రిపబ్లిక్ సినిమాను దేవకట్టా సామాజిక స్పృహతో తీసిన సినిమా. ప్రాథమిక హక్కుల మీద మాట్లాడే సినిమా అని తెలుస్తోంది. దేవకట్ట గారి కృషి కనిపిస్తోంది. ప్రైవేట్ పెట్టుబడితో సినిమా తీస్తే ప్రభుత్వం పెత్తనం ఏంటి? ఇది వైకాపా రిపబ్లిక్ కాదు... ఇండియన్ రిపబ్లిక్. ఇది వైకాపా రిపబ్లిక్ అంటే జనం తిరగబడతారు. సినిమా పరిశ్రమకు కులాలు, మతాలు ఉండవు. సినిమా పరిశ్రమలో అనేక కష్టాలు ఉంటాయి. సినిమా పరిశ్రమ జోలికి వస్తే మనమంతా కలవాలి. నేను ఎవరి కులం చూడను.. వ్యక్తిత్వానికే విలువ ఇస్తా. సినిమా వాళ్లు దోపిడీలు, దొమ్మీలు చేయడంలేదు. నాతో గొడవ ఉంటే నా సినిమాలు ఆపేయండి. మిగతావారి సినిమాల జోలికి రావొద్దని కోరుతున్నా. గూండాలకు భయపడితే మనం బతకలేం. సినిమాలపై ఆధారపడి హైదరాబాద్‌లోనే లక్ష మంది బతుకుతున్నారు. మాలో మాకు అభిప్రాయ భేదాలు ఉంటాయి.. అది శత్రుత్వం కాదు. సినిమావాళ్ల కష్టాలపై మోహన్‌బాబు వైకాపా నేతలతో మాట్లాడాలి. ఇవే నిబంధనలు రేపు మోహన్‌బాబు విద్యాసంస్థలకు వర్తిస్తాయి. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు కాబట్టే సినిమా టికెట్లు అమ్మే ఆలోచనలో ఉంది. సినిమా టికెట్ల ఆదాయం చూపి బ్యాంకు రుణాలు తీసుకునే యోచన ఉంది" అని



పవన్ కల్యాణ్ అన్నారు.

**సాయి ధరమ్ తేజ్ సేనాధిపతిలాగా తిరిగొస్తాడు..**

దర్శకుడు దేవకట్టా మాట్లాడుతూ.. "పవన్ కల్యాణ్‌కు నిరంతర అభిమానిని. సాయిధరమ్‌తేజ్‌తో వర్కౌట్ చేస్తున్నప్పుడు జిమ్‌లో వచ్చిన ఓ ఐడియా ఇది. ఆ కథను నాతోనే చేస్తానని నన్ను మాటివ్వమన్నాడు. సినిమాను నా సైనికుడిలా కాపాడాడు. ప్రస్తుతం తేజ్ కోలుకుంటున్నాడు. సేనాధిపతిలాగా తిరిగొస్తాడు. నిర్మాతలు కథ విన్న తర్వాత కనీసం ఒక సీన్ కూడా చూసేందుకు రాలేదు. నాకంతా స్వేచ్ఛనిచ్చారు. మణిశర్మ మంచి బాణీలందించారు. సాంకేతిక బృందమంతా రిపబ్లిక్ సినిమాకి సైనికులుగా పనిచేశారు. సమకాలీన రాజకీయ, ఆర్థిక సమస్యలను ప్రతిబింబించేదే సినిమా అని నమ్ముతాను. నేను అలాంటి ప్రయత్నమే చేశాను. మా సినిమాని థియేటర్‌లో వదిలిపోయే చిత్రంగా కాకుండా, మీ గుండెల్లో మీ ఇంటికి మోసుకుపోయే సినిమా అవుతుందని ఆశిస్తున్నాను" అని దేవకట్టా అన్నారు. వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ 'అన్నయ్య కోలుకుంటున్నాడు. అభిమానులందరి ప్రార్థనల వల్ల తొందరగా కోలుకుంటున్నాడు. సినిమా టీం అందరికీ ఆల్ ది బెస్ట్. బైక్‌పై మీద వెళ్లేటప్పుడు మాత్రం అందరూ కచ్చితంగా హెల్మెట్ వాడాలని ఒక సోదరుడిగా కోరుతున్నాను' అన్నారు. ఈ కార్యక్రమానికి వైష్టవ్‌తేజ్, క్రిష్, హరీశ శంకర్, గోపిచంద్ మలినేని, మారుతి, ఐశ్వర్యరాజేశ్, అబ్బూరి రవి, దిల్‌రాజు తదితరులు హాజరయ్యారు.

# జీవో నెంబర్ 50ను రద్దు చేయాలి

**- ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 50 విడుదల చేసింది**

**- లక్షల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను ప్రభుత్వంలో కలిపేందుకు ఎయిడెడ్ స్కూల్ కళాశాల యాజమాన్యాలు ఒప్పుకోనందున జగన్ మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు**

**- మెగా డీఎస్సీ నిర్వహించకూడదని రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పెంచాలనే కుట్రలో భాగంగానే ఎయిడెడ్ విద్యా వ్యవస్థను రద్దు చేశారు**

**- ఒక్క పశ్చిమ నియోజకవర్గం లోని సుమారు 12 వేల మంది పిల్లలు ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్నారని వారి గురించి కనీసం మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆలోచన చేయలేదు**

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 50 విడుదల చేసిందని, ఎయిడెడ్ విద్యా వ్యవస్థను రద్దు చేయడం అంటే పేద సామాన్య వర్గాల పిల్లలకు ఉచిత విద్యను దూరం చేయడమేనన్నారు. జీవో నెంబర్ 50ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, ఈ చీకటి జీవో వలన రాష్ట్రంలో 2.5 లక్షల మంది స్కూల్ స్థాయి విద్యార్థులకు, 1.5 లక్షల మంది కళాశాల విద్యార్థులకు ఉచిత విద్య దూరమైపోతుందని, ఈ చీకటి జీవో వలన 1927 ఉచిత విద్యను అందించే ఎయిడెడ్ పాఠశాలలు మూతపడ్డాయని, ఎయిడెడ్ పాఠశాలను రద్దు చేయడం వలన 2.5 లక్షల మంది విద్యార్థులకు ఇకనుంచి మధ్యాహ్న భోజన పథకం, డ్రస్సులు పుస్తకాలు బ్యాగులు బూట్లు ఇవ్వాల్సిన అవసరం ఉండదన్నారు. మెగా డీఎస్సీ నిర్వహించకూడదని రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పెంచాలనే కుట్రలో భాగంగానే ఎయిడెడ్ విద్యా వ్యవస్థను రద్దు చేశారని, ఎయిడెడ్ స్కూల్, కళాశాల యాజమాన్యాలను ఒత్తిడి చేసి అంగీకార పత్రాలపై రాష్ట్ర ప్రభుత్వం సంతకాలు చేయిస్తుందని తెలిపారు. 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎయిడెడ్ స్కూల్లో నియామకాలపై బ్యాన్ విధించారని, నేడు వైఎస్ జగన్ ఎయిడెడ్ స్కూల్ విద్యా విధానాన్ని పూర్తిగా నిలుపుదల చేశారని, నాడు తండ్రి నేడు కొడుకు ఎయిడెడ్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని, లక్షల కోట్ల రూపాయల విలువైన ఆస్తులను ప్రభుత్వంలో కలిపేందుకు ఎయిడెడ్ స్కూల్, కళాశాల యాజమాన్యాలు ఒప్పుకోనందున జగన్ మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలియజేశారు. ఎయిడెడ్ పాఠశాలలు మూసి వేయడం వల్ల ఇక నుంచి పట్టణ ప్రాంతాల్లో పిల్లలు ప్రైవేట్ స్కూల్ లోనే ఫీజులు కట్టుకొని చదువుకోవాలని, అమ్మఒడి కూడా ఇక నుంచి కేవలం మూడు నాలుగు నెలలు మాత్రమే పిల్లలకు ఫీజులు కట్టుకునేందుకు సరిపోతుందన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో ఇటువంటి నిర్ణయం తీసుకోవడంతో దుర్మార్గమని, రెండున్నర లక్షల మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులను జగన్ ప్రభుత్వం నడిరోడ్డుపై పడేసిందని, పట్టణాల్లో ప్రభుత్వ పాఠశాల అసలు లేవని అందువలన పట్టణాల్లో చదివే పేద సామాన్య వర్గాల పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారబోతుందని, బలవంతంగా ఎయిడెడ్ స్కూల్, పాఠశాల యాజమాన్యాలపై అంగీకార పత్రాలపై సంతకాలు పెట్టించుకోడం దుర్మార్గమని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 50 ఉపసంహరించుకుని ఎయిడెడ్ విద్యా వ్యవస్థను కొనసాగించాలని మహేష్ డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కి ఎయిడెడ్ పాఠశాల ఉందనే సమాచారం ఉందని వారు కూడా దీని వలన రాష్ట్రంలో పేద సామాన్య వర్గాల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని అందువలవారికి విద్యను దూరం చేసినటువంటి నిర్ణయం ఈ ప్రభుత్వం తీసు కోవడం తగదనటువంటి అంశాన్ని కూడా జగన్ రెడ్డి వద్ద ప్రస్తావించకపోవడం దుర్మార్గమన్నారు. ఒక్క పశ్చిమ నియోజకవర్గంలోని సుమారు 12 వేలమంది పిల్లలు ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్నారని వారి గురించి కనీసం మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆలోచన చేయలేదని, వారందరూ కూడా అందు బాటులో ఒక్క ప్రభుత్వ పాఠశాల కూడా లేనందున ప్రైవేటు స్కూళ్ల లోనే ఫీజులు కట్టుకొని చదువుకో వాల్సినటువంటి దుర్భర పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు మనవి**

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl